# నవభూమి హైదరాబాద్

12 సెప్టెంబర్,2024 గురువారం | పేజీలు:9

www.epaper.navabhoomi.in




కేంద్ర బృందం

# రాష్ట్ర పర్యటన

- రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా సంభవించిన అపారమైన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం నేడు రాష్ట్రంలో పర్యటన



**హైదరాబాద్ సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా సంభవించిన అపారమైన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం నేడు రాష్ట్ర పర్యటనకు వచ్చింది. ప్రభావిత ప్రాంతాలలో సంభవించిన వరద నష్టాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర బృందానికి నివేదించారు. కల్నల్ కెపి సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో చర్చలు జరిపింది. అతి తక్కువ సమయంలో వాతావరణ శాఖ అందించిన హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం వలన ప్రాణనష్టం తగ్గించగలిగామని సిఎస్ తెలియజేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు క్రమం తప్పకుండా పరిస్థితిని సమీక్షించి, వరద, పునరావాస, సహాయక చర్యలను పర్యవేక్షించారని సి.ఎస్ కేంద్ర బృందానికి తెలియజేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రితో పాటు మరో ఇద్దరు రాష్ట్ర మంత్రులు హుటాహుటిన ఖమ్మం చేరుకొని సహాయక కార్యక్రమాలను వేగవంతం చేశారని, ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగానికి వరద సహాయం, పునరావాస కార్యక్రమాలకు సంబంధించి నిధులు వెంటనే విడుదల చేశామని సి.ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను అందించడానికి వీలుగా మార్గదర్శకాలను ఉదారంగా రూపొందించాలని సి.ఎస్ కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్‌డిఆర్‌ఎఫ్‌తో సమానంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సి.ఎస్ తెలియజేశారు. ప్రత్యేక బృందాలకు శిక్షణ, ఇతర లాజిస్టిక్స్ ఏర్పాట్లలో ఎన్ డి ఎంఏ మద్దతు కావాలని సి.ఎస్ కేంద్ర బృందాన్ని కోరారు. భారీ వర్షాల సమయంలో ఎయిర్ రెస్క్యూ ఆపరేషన్‌ల సమస్యను కూడా సీఎస్ ప్రస్తావించారు. ఈ సవాళ్లు ఎదుర్కోవడంలో కేంద్రం సహకారాన్ని కోరారు. ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో 332 హెక్టార్ల విస్తీర్ణంలో భారీ చెట్లు కూలిన సంఘటనలను, పర్యావరణ విపత్తు సమస్యను కూడా సి.ఎస్ ప్రస్తావించారు. ఈ పర్యావరణ విపత్తుకు మూలకారణాన్ని తెలుసుకోవడానికి సమగ్ర అధ్యయనం చేయాలని కేంద్ర బృందం సి.ఎస్ కు సూచించింది.

విపత్తు నిర్వహణ శాఖ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ వరదల కారణంగా సంభవించిన నష్టాలను, ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ సహాయం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని కేంద్ర బృందానికి వివరించారు. వరద నష్టం ప్రాథమిక అంచనాలు రూ.5,438 కోట్లుగా ఉన్నాయని, పూర్తిస్థాయి అంచనా ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని ఆయన తెలియజేశారు. వ్యవసాయం, రోడ్లు, భవనాలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్, ఇంధనం, పశుసంవర్ధక, అటవీ శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర బృందాలకు జరిగిన నష్టాన్ని వివరించారు.

అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృందం పరిశీలించింది. ఆయా జిల్లాల్లో వర్షాల వల్ల జరిగిన అపార నష్టాన్ని వారికి ఈ ప్రదర్శనలో వివరించారు. వరద ప్రభావిత జిల్లాలైన ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో కేంద్ర బృందాలు పర్యటించి వరదల్లో చిక్కుకున్న వారితో సంభాషించడంతోపాటు జిల్లా యంత్రాంగంతోనూ చర్చలు జరుపుతాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె రామకృష్ణారావు, వికాస్ రాజ్, అడిషనల్ డిజి మహేష్ భగవత్, డిజి ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్, పశుసంవర్ధక శాఖ ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్, హౌసింగ్ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.





# కేసీఆర్‌కు నో ఎంట్రీ..

# రీ ఎంట్రీ ఇంకెక్కడిది

- జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఎంఐఎంను తరిమికొడతాం
- కాంగ్రెస్ పెద్దలకు ముడుపులు ముట్టజెప్పిన కేసీఆర్
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను అరెస్టు చేయరా
- ఇటలీ దేశపు బిడ్డ రాహుల్ క్విట్ ఇండియా



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 11:** దుర్మార్గుడైన కేసీఆర్ కు ప్రజలు నో ఎంట్రీ చెప్పారని, దశమ గ్రహమైన ఆయన రీ ఎంట్రీ కోసం నవగ్రహ యాగం చేయడం విడ్డూరంగా ఉందని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. “సంస్థాగత పర్వం”లో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి ఎస్.ఆర్. కన్వెన్షన్ లో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం.రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులతో కలిసి ముఖ్య అతిథి బండి సంజయ్ పలువురికి సభ్యత్వ రశీదును అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ లిక్కర్ స్కాం కేసులో జైలుకు వెళ్లి వచ్చిన బిడ్డ కోసం యాగం చేసిన కేసీఆర్ వరదల వల్ల సర్వం కోల్పోయిన ప్రజల కోసం ఎందుకు యాగం చేయలేదని ప్రశ్నించారు. మోసగాళ్లకే మోసగాడు అయిన కేసీఆర్ ప్రజా వ్యతిరేక పాలనపై బిజెపి చేసిన పోరాటానికి భయపడి రెండు పెగ్గులు తాగెటోడు ఫుల్ బాటిల్ తాగే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలకు కెసిఆర్ ముడుపులు ముట్టజెప్పినందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయనను అరెస్టు చేయడంలేదని ఆరోపించారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని తరిమి తరిమి కొడతామని, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి పోటీ చేస్తాయని, అయినా నూటికి నూరు శాతం మేయర్ పీఠాన్ని బిజెపి దక్కించుకుంటుందని వ్యాఖ్యానించారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అమెరికాలో రాహుల్ గాంధీ వ్యాఖ్యానించాడని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇటలీ దేశపు బిడ్డ రాహుల్ క్విట్ ఇండియా అంటూ హెచ్చరించారు. బిజెపి రిజర్వేషన్లు రద్దు చేస్తుందని గత ఎన్నికల్లో అబద్దాలు చెప్పిన రాహుల్ ఇప్పుడు అమెరికాకు వెళ్లి రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించినందుకు భారతీయులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం, జాతీయ జెండాపై గౌరవం లేని రాహుల్ గాంధీకి భారత దేశంలో ఉండే అర్హత లేదని విమర్శించారు.

18 కోట్ల సభ్యత్వంతో భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా కొనసాగుతుందని, ఈసారి మరో 10 కోట్ల సభ్యత్వం అదనంగా చేస్తామని బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించారని తెలిపారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి ప్రధాని మోదీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ భారీ సంఖ్యలో సభ్యత్వం చేయించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొరదల నరేష్, సురభి రవీందర్ రావు, ఎల్.నరేందర్ రెడ్డి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ కర్లపూడి రాఘవేంద్రరావు, కోకన్వీనర్ మణిభూషణ్, సీనియర్ నాయకులు తోపుగొండ మహిపాల్ రెడ్డి, వసంత్ యాదవ్, కర్చర్ల ఎల్లేష్, గంగల రాధాకృష్ణ, ఆంజనేయులు సాగర్, రాజు శెట్టి, వరలక్ష్మి, కొత్తపల్లి పద్మ, మహేశ్వరి, మేరీ, వివిధ మోర్చాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ వీరవనిత ఐలమ్మ 3

## కాంగ్రెస్‌లో చేరిన టీఆర్ఎస్ నేత షేక్ జమీర్



**హైదరాబాద్, నవభూమి, సెప్టెంబర్ 11-** టీఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ జమీర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ సీనియర్ నేతల ఆహ్వానం మేరకు టీఆర్ఎస్ నుండి తిరిగి తన సొంత గూటికి చేరారు. ఈ సందర్భంగా షేక్ జమీర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు ఎన్నో సేవలను చేస్తున్నారని కొనియారు. అంతే కాకుండా పేదల కొరకు ఆరు గ్యారంటీ పథకాల అమలు పై హర్షం వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల నుండి హామీలు తప్ప చేసింది ఏమి లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కరీం మాట్లాడుతూ కాంగ్రెస్ గూటికి చేరుకున్న షేక్ జమీర్‌ను స్వాగతించారు. సీనియర్‌లు తిరిగి రావడం వల్ల కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ సమద్, షేక్ సర్ఫరాజ్, షేక్ ఆజం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాంధీ పదవి కాంక్షతో మాట్లాడుతున్న మాటలు విడ్డూరం

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 11, (నవభూమి ప్రతినిధి) :** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ పదవి కాంక్షతో మాట్లాడుతున్న మాటలు విడ్డూరంగా ఉన్నాయని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం గణేష్ ఉత్సవాలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీకి ఇవ్వాల్సిన పీఏసీ చైర్మన్ పదవి కాంగ్రెస్ కండువా కప్పుకొని అధికార పార్టీలో చేరిన ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీకి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. పదవి కోసం పార్టీలు మార్చి రంగులు మార్చే ఊసరవెల్లిలా తయారయ్యారని దుయపట్టారు. పీఏసీ పదవి రాకముందు కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన పిఎసి పదవి రాగానే ప్రతిపక్షంలోనే ఉన్నానని, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పలేదని, దేవుని శాలువా కప్పాడని మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత ఎమ్మెల్యే సమావేశాలలో గాని మీడియా సమావేశంలో గానీ కాంగ్రెస్ కండువా కప్పుకున్నప్పుడు మరి ఏ పార్టీలో ఉన్నాడనుకోవాలో ఎమ్మెల్యే చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే అధికార కాంగ్రెస్ పార్టీలో ఉన్నాడో లేక ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలో ఉన్నాడో శేరిలింగంపల్లి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అభివృద్ధి పేరు మీద అక్రమ సంపాదన కొరకు, అక్రమంగా కూడా పెట్టిన ఆస్తులను కాపాడుకోవడం కోసం పార్టీలు మారడం తప్ప ప్రజలకు ఒరగ బెట్టింది ఏమీ లేదన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో బుధవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి-** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో బుధవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 527 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 80, విద్యుత్ శాఖ కు సంబంధించి 79, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 68, పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 63, ఇతర శాఖలకు సంబంధించి 237 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి

# 9 నెలలు అవుతోంది..ఒక్క కొత్త స్కీమ్ పెట్టలేదు

■ **బీఆర్ ఎస్ నేత డా.కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి-** 9 నెలల కాలంలో 75 వేల కోట్ల అప్పు తెచ్చారు.తెచ్చిన అప్పును ఏ స్కిం కు పెట్టారు.? ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదు.మరి అప్పు దేనికోసం తెచ్చారు.? ..బీఆర్ఎస్ పార్టీ ముందు నుండే చెప్తోంది .కాంగ్రెస్ వి .అలవి కానీ హామీలు అని .నిజంగానే వాళ్లు ఇచ్చిన హామీలు చేస్తే అమలు చేస్తే ఇంకా ఎన్ని అప్పులు తేవాల్సి ఉంటుంది ?.కేసీఆర్ హయం లో ఓ సెక్రటేరియట్ ,కమాండ్ కంట్రోల్ సెంటర్ ,యాదాద్రి పునర్నిర్మాణం లాంటివి కండ్ల ముందు కనిపిస్తున్నాయి ..కేసీఆర్ తెచ్చిన అప్పులను ఆస్తులను పెంపొందించేందుకు వాడారు .మీరు తెచ్చిన అప్పులపై శ్వేత పత్రం విడుదల చేయాలి..గత ప్రభుత్వం అప్పులు అప్పులు అంటున్నారు. మరి మా ప్రభుత్వం అప్పులు తెచ్చి ఎన్నో అద్భుతాలు సృష్టించింది..ఆనాడు ఆస్తులు పెంచి అందరికి పంచాం.మీరు ఒక్క స్కిం లేదు కానీ, పదుల సంఖ్యలో స్కామ్ లు అయ్యాయి.రుణమాఫీ కోసం అప్పు చేశాం అంటున్నారు రుణమాఫీ ఎవరికి అయింది. ఎంతమందికి అయ్యింది..? శ్వేత ప్రేతం విడుదల చెయ్యాలి. రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ తూ.. తూ.. మంత్రాంగా చేశారు. దానికి సవాలక్ష కొర్రీలు పెట్టారు. రైతులు అరిగోసా పడుతున్నారు. మొన్నటికి మొన్న ఒక రైతు సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు. ఇవాళ ప్రభుత్వం ఉద్యోగులకు పీఆర్సీ లేదు,డీఏ లేదు.మరి అప్పులు ఎవరి కోసం చేశారు.? మీరు కట్టిన ఒక్క బిల్డింగ్ చూపెట్టండి.మీరు వేసిన ఒక్క కొత్త రోడ్డు చూపెట్టూ.. బిఆర్ఎస్ పార్టీ అప్పులు చేసి ఆస్తులు సృష్టించింది. తెచ్చిన అప్పులు మూలధన పెట్టుబడిగా పెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ లో అప్పుల పై శ్వేత పత్రం విడుదలలో 4 రకాల అప్పులను చూపించారు. అందులో రెండు రకాల అప్పులను ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరం లేదని స్వేతపత్రంలోనే స్పష్టం చేశారు. ప్రభుత్వం కట్టాల్సిన అవసరం లేని అప్పులు రు.1,54,876 వారస్వంతంగా వచ్చిన అప్పులు రు.72,658 తెలంగాణ ఏర్పడ్డాక ముందు %ంజూజ% (స్పెషల్ పర్పస్ వెహికల్స్) ద్వారా చేసిన అప్పులు 11,609 కోట్లు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల అప్పును కూడా శ్వేత పత్రంలో జమ చేశారు అది రు.6115 కోట్లు. తొమ్మిదిన్నర ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం రూ. 4,26,499 కోట్లు. కేంద్ర ప్రభుత్వం ఉదయ్ స్కీమ్ తీసుకొచ్చి డిస్కం అప్పులను రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేయాలని చట్టం చేయడం వలన. రు.41,159 కోట్లు. మొత్తం రు.3,85,340 కోట్లు. బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి .మూలధన పెట్టుబడి సంక్షేమం కోసం చేసిన అప్పు. ఇందులో అప్పు చేసి పప్పు అన్నం తినలే చేసిన ప్రతి రూపాయికి వెయ్యి రూపాయలని కూడబెట్టినము. అవి మన కళ్ళ ముందే కనబడుతున్నాయి. పాలన చేత కాక అప్పుల పేరు చెప్పి తెలంగాణ సమాజాన్ని ఇంకెన్ని రోజులు మోసం చేస్తారు. అప్పుల పై ఆర్ బి ఐ విడుదల చేసిన రిపోర్టులో తెలంగాణ కింది నుండి ఆరవ స్థానం లో ఉంది మన కన్నా 22 రాష్ట్రాలు అప్పుల లో ముందు ఉన్నయి. అప్పుల లలో మొదటి రాష్ట్రం తమిళనాడు. బిజెపి పాలిత రాష్ట్రాలు యుపి,మహారాష్ట్ర కూడా అప్పుల్లో ఉన్నాయి హిమాచల్ లో కాంగ్రెస్ అధికారం లో ఉంది అక్కడ నిధుల కోసం గంజాయి సాగును చట్టబద్ధం చేసే చట్టం తెచ్చారు తెలంగాణ లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బుల కోసం హిమాచల్ మోడల్ ను అమలు చేస్తుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి

## ఎమ్మెల్యేగా గెలుపొందిన గాంధీ

# పార్టీలు మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు

■ **మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 11, (నవభూమి ప్రతినిధి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల అండదండలతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన అరికెపూడి గాంధీ పార్టీలు మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పార్టీ కండువాల పై చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్న ఎమ్మెల్యే గాంధీ, ఇప్పుడు అది ఆలయ కండువా అని చెప్పడం పై.. రేవంత్ రెడ్డి ఇల్లు దేవాలయం కాదు, సీఎం ఏమీ పూజారి కాదు ఆయన వేయడానికి వేసుకొన్న కండువా దేవాలయం కండువా అసలే కాదని విమర్శించారు.గాంధీ పదవులకోసం పోలేదని చెప్తున్నారని...మరి పీఏసీ చైర్మన్.ఎందుకు తీసుకున్నారు అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ పేరు పెట్టుకొని అన్ని అబద్ధాలు చెబుతున్నారన్నారు. ప్రజలు ఎమ్మెల్యే మాటలు విని అసహ్యించుకుంటున్నారని అన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పునకు భయపడి పార్టీ మారలేదు అంటున్నారా లేక..ప్రభుత్వ పెద్దలు పీఏసీ చైర్మన్ ఇచ్చి ఈ విధంగా మాట్లాడిపిస్తున్నారా అని రంగారావు ప్రశ్నించారు. అసలు ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నారో క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన కొంత కాలంలోనే ఆ పార్టీకి గుడ్ బై చెప్పి బిఆర్ఎస్ లో చేరి రెండు దఫాలు ఎమ్మెల్యేగా పనిచేసి కోట్లాది రూపాయల నిధులతో శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన విషయాన్ని మర్చిపోయారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీ తాను పార్టీ కండువా కప్పు కోలేదు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ

■ **టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు**

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**ఎల్బీనగర్ నియోజకవర్గం చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర పలు సంఘల నాయకులతో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మరియు టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ కె గాంధీ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం రజాకార్లను తరిమి కొట్టిన నిప్పుకణిక చాకలి (చిట్యాల) ఐలమ్మ చేసిన పోరాటం ఎన్నో ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక తన పంట పొలాలను కాపాడుకోవడం కోసం విష్ణురు దొర గుండాలకు ఎదురు నిలబడి కొంగు నడుముకు చుట్టి కొడవలి చేతబట్టి శివంగిలా తిరగబడింది తన ఇంటిని కమ్యూనిస్ట్ పార్టీ కార్యాలయంగా మార్చి వీరాది వీరులకు అండగా నిలబడ్డది పోరాటాన్ని పదునేక్కించింది ఈ పోరాటానికి ప్రపంచ చరిత్ర పుటల్లో ప్రత్యేక స్థానం ఉంది చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ఏర్పడ్డాక ఐలమ్మ జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా చేర్చారు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు శ్రీనివాస్ నాయక్ చందు నాయక్ రాజ్ సీతారాం నాయక్ తిరుపతి నాయక్ సురేష్ నాయక్ నరసింహ కుమార్ నాయక్,యాదిగిరి, మల్లేష్,చంద్రయ్య,యాదయ్య, నరసింహ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు

# ఘనంగా పూజలందుకున్న లంబోదరుడు

## రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గాంధీ





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 11, (నవభూమి ప్రతినిధి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పి ఎ సి చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పిఎసి చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణనాధుని పూజలకు హాజరైన ఎమ్మెల్యే గాంధీని ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకుంటూ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ సంఘం తరఫున పురేందర్ రెడ్డి ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంతరావు, రామచంద్రరావు, తాండవ కృష్ణ, డాక్టర్ వంశీ, వజ్ర శేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు సుధాకర్, వెంకటేశ్వరరావు, శ్రీధర్, సూర్యనారాయణ, శ్రీనివాసరావు, చెంగల్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నారాయణరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నాగేశ్వరరావు, మహిళలు సునీత, సుభాషిని, మంజుల, అన్నపూర్ణ, కరుణ, లక్ష్మి, వాణి, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సనాతన ధర్మం ప్రతి ఒక్కరికి అనుసరణీయం

## కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 11, (నవభూమి ప్రతినిధి ) :** భారతీయ సనాతన ధర్మం ప్రతి ఒక్కరికి అనుసరణీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కెపిహెచ్ బీ కాలనీ వన్ సిటీలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద మంగళవారం రాత్రి జరిగిన పూజా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎసిపి శ్రీనివాసరావు, కేపీహెచ్ బీ సిఐ వెంకటేశ్వరావు, నాయకులు వెంకట్రావు, శివ చౌదరి, బచ్చు మల్లి తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబ్‌లు చూస్తే రేవంత్ రెడ్డికి వెన్నుల్లో వణుకు పుడుతోంది

- నర్సాపూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు మీడియా సమావేశం
- హరీష్ రావు కామెంట్స్




**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి–** రేవంత్ ఫార్మసీటీ, మెట్రో రైలు విషయంలో రూటు మార్చావు. నర్సాపూర్‌లో ఏ గ్రామానికి పోయిన రుణమాఫీ కాలేదని చెబుతున్నారు రుణమాఫీ కాలేదని కాంగ్రెస్ నాయకులను రైతులు రూముల్లో వేసి బందిస్తున్నారు రేవంత్ రెడ్డి తొందరపాటు వల్ల లోకల్ కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి వచ్చింది రాష్ట్రంలో 50 శాతానికి మించి రుణమాఫీ కాలేదు 41 లక్షల మందికి రుణమాఫీ అవ్వాల్సి ఉంటే.. 20లక్షల మందికి మాత్రమే చేశారు.. ఇంకా 21 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. రైతుబంధు ఎగ్గొట్టేశావు, రైతుబంధు నిధులు విడుదల చేయండి. బీఆర్ ఎస్ ప్రభుత్వం, రెండుసార్లు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో దొడ్డు వడ్లకు బోనస్ అంటివి, ఇప్పుడేమో సన్నవడ్లకు బోనస్ ఆంటీవి, బోనస్ ని బోగస్ చేశావు 10 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీకి నిధులు విడుదల అవ్వట్లేదు, సర్పంచులను కదిలిస్తే కన్నీళ్లు బయటకు వస్తున్నాయి. గత ప్రభుత్వంలో ప్రతినెల పల్లె ప్రగతికి నిధులు వచ్చాయి, ఇప్పుడు నిధులు కరువయ్యాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టణాలను గ్రామాలను గాలికి వదిలేసింది, హైడ్రా పేరిట డ్రామాలు చేస్తున్నాడు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీపై ఇచ్చిన 800 కోట్ల రూపాయలు దారి మళ్లించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులకు 100 శాతం రుణమాఫీ అయ్యేదాకా, పంట బీమా, భరోసా కల్పించకపోతే రానున్న కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆందోళనలు చేపడుతుంది. హైదరాబాద్ బ్రాండు ఇమేజ్ ను రేవంత్ రెడ్డి ఖతం చేశాడు,రియల్ ఎస్టేట్ కూడా పడిపోయింది.

# ఇంటి ఇంటి సర్వే నిర్వహించి ఓటర్ల జాబితాను సవరించి

# నియోజకవర్గాల వారిగా నివేదికలు సమర్పించాలి





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** ఇంటి ఇంటి సర్వే నిర్వహించి ఓటర్ల జాబితాను సవరించి నియోజకవర్గాల వారిగా నివేదికలు సమర్పించాలని ఈ ఆర్‌ఓలను, ఎఈఆర్‌ఓలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో ఈ ఆర్‌ఓలతో, ఎఈఆర్‌ఓలతో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ గౌతం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఓటర్ల జాబితను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని తెలిపారు. డెత్ కేసులు, షిఫ్టెడ్ కేసులు ఏమైనా ఉంటే భారతీయ ఎలక్షన్ కమీషన్ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే ఓటర్ పేరు రెండు సార్లు నమోదు అయితే ఓటర్ దగ్గర ఉన్న ఓటర్ ఐడి కార్డు ను పరిశీలించి అదనంగా ఉన్న ఐడి కార్డును తొలగించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహాసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలి






**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి–** యువత ప్రాణత్యాగాలతో తెలంగాణ సాధించుకున్నాం. తెలంగాణ వచ్చినా గత తొమ్మిదేళ్లలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. ప్రజల మద్దతుతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేశాం. గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేసి నిరుద్యోగులకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. తెలంగాణలో నిరుద్యోగ యువకులు ఉత్సాహంతో పరీక్షలకు సిద్ధం అవుతున్నారు. వ్యసనాలకు బానిసలైన కొంతమంది... డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలి. మీ అందరిని చూస్తోంటే తెలంగాణ డ్రగ్స్ రహితంగా మారుతుందన్న నమ్మకం కలుగుతోంది. ఇది ఉద్యోగ బాధ్యత కాదు.. ఇది భావోద్వేగం. తెలంగాణను పునర్నిర్మించి, భవిష్యత్ తరాలకు బాటలు వేయాల్సిన బాధ్యత మనపై ఉంది ఏ సమస్య వచ్చినా ముందుగా అందుబాటులో ఉండేది పోలీసులే డ్రగ్స్ , గంజాయిపై ఉక్కు పాదం మోపుతాం.. డ్రగ్స్ పేరు వింటేనే వెన్నులో వణుకు పుట్టాలి. తెలంగాణను కాపాడుకునేందుకే ఖాకీ డ్రస్సులనే విశ్వాసం ప్రజలకు కల్పించండి. 50 ఎకరాల్లో హైదరాబాద్ లో పోలీసుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తాం. 50 ఎకరాల్లో వరంగల్ లో మరో పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తాం. రాబోయే రెండేళ్లలో హైదరాబాద్ లో పోలీస్ స్కూల్ ఏర్పాటు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. కాస్మెటిక్ పోలీసింగ్ కాదు.. కాంక్రీట్ పోలీసింగ్ అవసరం. ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే నేరస్తులకు కాదు. మా ప్రభుత్వం పెట్టుబడులు తీసుకురావడమే కాదు.. రైతన్నలు, నేతన్నలు, గీతన్నలను ఆదుకుంటోంది. కేవలం 28రోజుల్లోనే 22 లక్షల 22 వేల 685 రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు వేసి రుణమాఫీ చేసాం. కడుపు కట్టుకుని నిధులు సేకరించి రుణమాఫీ చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం. హైడ్రాపై కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల వల్లే వరదలు వస్తున్నాయి. వరదలతో పేదల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయి. అందుకే చేరబట్టిన వారి నుంచి చెరువులను విడిపిస్తున్నాం అవసరమైతే ఆక్రమణదారులను జైలుకు పంపేందుకూ వెనకాడం. ఆక్రమించుకున్న చెరువులను స్వచ్ఛందంగా వదలాలని ఆక్రమనదారులకు నేను విజ్ఞప్తి చేస్తున్నా.. లేకపోతే చెరువులలోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి తీరుతాం. నాలాల ఆక్రమణలను నిరభ్యంతరంగా కూల్చేస్తాం.. ఆక్రమణలు తొలగించి మూసీని ప్రక్షాళన చేస్తాం.. మూసీ నాలాల్లో ఉన్న శాశ్వత నివాసదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందిస్తాం. నివాసితులైన 11వేల మందిలో ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుంది ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలను రెగ్యులరైజ్ చేసే ప్రసక్తే లేదు.

# ప్రభుత్వ భూములను గూగుల్ ఎర్త్ ద్వారా కెఎంఎల్ మ్యాప్ రిపోర్టులను పంపాలి





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** ప్రభుత్వ భూములను గూగుల్ ఎర్త్ ద్వారా కె ఎంఎల్ మ్యాప్ రిపోర్టులను పంపాలని తహసీల్దార్లను, సర్వేయర్లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో ప్రభుత్వ భూములను గూగుల్ ఎర్త్ ద్వారా కె ఎంఎల్ మ్యాప్ పై అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ భూములను తప్పనిసరిగా గూగుల్ ఎర్త్ ద్వారా కె ఎంఎల్ మ్యాప్ రిపోర్టులను తయారు చేసి ఆర్డిఓల ఆమోదంతో పంపాలని తహసీల్దార్లను, సర్వేయర్లను ఆదేశించారు. గ్రామాల వారీగా కె ఎంఎల్ మ్యాప్ రిపోర్టులను తయారు చేయాలని కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓలు, తహసీల్దార్లు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కెఎం ప్రతాప్,

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, టెంపుల్ స్ట్రీట్ యూత్ అసోసియేషన్ వారు నెలకొల్పినటువంటి వినాయక మండపం వద్ద, వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కె.యం.ప్రతాప్ విచ్చేసి,విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ స్ట్రీట్ అసోసియేషన్ సభ్యులు ఉత్తేజ్,సోను,సునీల్ పాండే,సూరి,సుమో పాల్గొన్నారు.





# వన్ సిటీ గణేష్ పూజలో బండి రమేష్

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్ కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సాధించారు
- గణేష్ పూజా మందిరాలకు రేవంత్ ప్రభుత్వం ఉచిత కరెంటు




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 11, (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కేపీహెచ్బీ వన్ సీటి లో జరిగిన గణేష్ పూజ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి ఎసీపీ శ్రీనివాస్ లు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలోని దేవాలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సాధించిందని, అందులో భాగంగా యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి త్వరలో టి టి డి బోర్డు లాగ కొత్త బోర్డు ఏర్పాటు చేనున్నట్లు తెలిపారు. కిసరగట్టు దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గణేష్ పూజ మందిరాలకు ప్రభుత్వం ఉచిత కరెంట్ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గణేష్ పూజ చాలా విశిష్టతను కలిగి ఉందన్నారు. గణనాథుని కృపకు అందరూ పాత్రులు కాగలరని కోరుకున్నారు. నిమజ్జన సమయంలో గణేష్ ని ఉరేగింపుల విషయం లో జాగ్రత్తలు తీసుకోవాలి అని ప్రజలకు సూచించారు. గణేశుని నవరాత్రుల సందర్భంగా ప్రజలు ఊరేగింపు వంటి విషయంలో పోలీస్ వారికీ సహకరించాలని పిలుపునిచ్చారు. విద్వేషాలు, గొడవలు లేని సమాజం కోసం పోలీస్ లు చాలా కృషి చేస్తున్నారని వారిని అభినందించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివా చౌదరి, పోలీస్ సిబ్బంది, బచ్చు మల్లేశ్వరరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ జాతీయ ఉత్తమ సామాజిక కార్యకర్త పురస్కారం

- ఎంపిక మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ జ్యూరీ కమిటీ ప్రకటన కండెరావు సుధారాణికి ప్రత్యక్ష కార్యక్రమంలో ప్రధానోత్సవం ఇండియా చీఫ్ దాసరి స్వప్న మహేష్ తెలిపారు.



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 11 (నవభూమి ప్రతినిధి),** చాకలి ఐలమ్మ వర్ధంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ దేశవ్యాప్తంగా సెప్టెంబర్ మాసంలో జన్మించి లేదా వీరమరణం పొందిన మహిళా సేవకుల సేవలను స్మరిస్తూ, వివిధ రంగాలలోని వినూత్న ప్రతిభ, కళ , సేవకులను గుర్తించి వారికి త్వరలో హైదరాబాదులో జరిగే ప్రత్యక్ష కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పురస్కారాలను, వరల్డ్ రికార్డులను పంపిణీ చేయనున్నారు. దీనిలో భాగంగా సెప్టెంబర్ మాసం మొత్తం వివిధ రంగాలలోని సేవకుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ మౌలాలికి చెందిన మహిళా సామాజిక కార్యకర్త, చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, జాతీయ ఉత్తమ యువ పురస్కార గ్రహీత, వరల్డ్ రికార్డు గ్రహీత కండెరావు సుధారాణి చాకలి ఐలమ్మ జాతీయ ఉత్తమ సామాజిక కార్యకర్త పురస్కారం -2024 కు




ఎంపిక అయింది. ఆమె ఎంపిక పట్లస్థానికులు,సన్నిహితులు, ఆత్మీయులు బంధుమిత్రువులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆమె చరవాణిలో తెలంగాణ అవతరణ పత్రిక ప్రతినిధికి తెలిపింది. మరిన్ని వివరాలకు మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ జ్యూరీ కమిటీ చరవాణి నెంబర్ 91-9704510758 కి సంప్రదించగలరని సంస్థ ప్రతినిధులు తెలిపారు.దాసరి స్వప్న మహేష్ ఇండియా చీఫ్ మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్...

# బీసీ కులగణ రిజర్వేషన్లు శాస్త్రీయ అవగాహన జరగాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి-** బీసీలకు 50 శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎంపీ ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు చెప్పారు బుధవారం నాడు సోమాజిగూడ లో బీసీ కులగణ రిజర్వేషన్లు శాస్త్రీయ అవగాహన జరగాలని అంశంపై సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం కూడా బీసీ కులగణన చేపట్టడానికి సిద్ధంగా ఉందని తెలిపారు ఇటీవల హైకోర్టు కూడా కులగణ చేపట్టాలని ఉత్తర్వులు ఇచ్చిందని ఆయన చెప్పారు ప్రొఫెసర్ జి లక్ష్మణ్ కుల గణన పై రిజర్వేషన్లు శాస్త్రీయ అవగాహన అంశంపై 40 పేజీలు చక్కగా రాశారని ఆయన కొనియాడారు. జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ కులగణ బిరిజర్వేషన్లు రాజకీయ అవగాహన అంశంపై ప్రొఫెసర్ జి లక్ష్మణ్ రాసిన పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు ఇందులో బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై చక్కగా వివరించారని బీసీలంతా ఐక్యంగా ఉండి పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు సమాజంలో 52 శాతంబీసీలు ఉన్నారని వారి హక్కుల సాధన కోసం కృషి చేయాలని ఆయన కోరారు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ బీసీ కులగణ జరగవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు కులగనునపై హైకోర్టు తీర్పు





ఇచ్చినందున ఈ ప్రభుత్వం కులగన్న చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు బీసీలకు న్యాయం జరగాలంటే పోరాటాలు చేయవలసిన అవసరం ఉందని ఆయన చెప్పారు తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ కులగణ పై పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత ప్రొఫెసర్ జి లక్ష్మణ్, మనోహర్, సమ్మయ్య కుల గణన పై రాజ్యాధికారం వచ్చేవరకు పోరాటం చేయాలని చెప్పారు

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్‌కు వినాయక కమిటీ సభ్యులు ఆహ్వానం





కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి) ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు ఈరోజు కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండపంలో మట్టి గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవాలకు రావాలని పలువురు ఆహ్వానించారు.

## వినాయక మండపాల వద్ద అన్న దానం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు



కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి) నియోజకవర్గ పరిధిలో వినాయక మండపాలను దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి కుత్బుల్లాపూర్ బిజెపి కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్.ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు కట్ట కుమార్ బిజెపి నాయకులు వాసు శేఖర్ ముదిరాజ్ సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు కంది శ్రీరాములు 126 డివిజన్ ఉపాధ్యక్షుడు గండి రాజు యాదవ్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

## పట్టణ ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసిన, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి

పాల్వంచ సెప్టెంబర్ 11నవభూమి ప్రతినిధి: ఇటీవలే నూతనంగా పాల్వంచ పట్టణ ఎస్ఐ గా అధికార భాధ్యతలు చేపట్టిన సుమన్ ను జిల్లా తెలంగాణ మాల మహానాడు అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందచేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో పాల్వంచ రూరల్ ఎస్సైగా సమర్థవంతమైనటువంటి ఎస్సైగా బాధ్యతలు నిర్వహించారని, పట్టణంలో కూడా అలాంటి భాధ్యతలు నిర్వహిస్తూ, గంజాయి మహామారిని అరికట్టాలని కోరారు. అలాగే తమ ఎస్సీ ఎస్టీ సమస్యలు ఏమైనా ఉంటే, మీ కున్న అనుభవంతో వాటిని పరిష్కరించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎస్ఐను తమ సంఘం తరపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలే ప్రసాద్, మహేశ్వరావు,వేణులు పాల్గొన్నారు

## గణనాథుని మండపాలను సందర్శించి పూజ కార్యక్రమం

■ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి..!!






నవభూమి ప్రతినిధి ఎల్బీనగర్– ఎల్.బి నగర్ నియోజవర్గం మన్సూరాబాద్ డివిజన్లో గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా వివిధ కాలనీలల్లో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి వినాయక మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు మరియు మండపాల వద్ద అన్న ప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు.

వినాయక మండపాలను సందర్శించిన ప్రాంతాలు క్రింద పేర్కొనబడినవి

వినాయక నగర్ కాలనీ,, ఎల్లారెడ్డి కాలనీ.

ఎల్లారెడ్డి కాలనీ ఫేస్ -2,, ఆర్టీసీ సూపర్వైజర్ కాలనీ.

చిత్రసీమ కాలనీ,, జడ్జెస్ కాలనీ.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 100 సంవత్సరాలు క్రితం మనం అందరం ఇలా కలిసి ఆనందంగా కులం,మతం తేడా లేకుండా అందరూ ఒక్కతటిగా ఉండేందుకు ఆలోచించి వినాయకుడిని ఏర్పాటు చేసిన వక్తి మన భారత దేశ స్వాతంత్ర సమరయోధుడు " "బాలగంగాధర్ తిలక్ " అని కాలనీ వసులందరికి తెలియజేసారు.

కొత్త సినిమాలో కొత్త హీరో యాక్టర్ ఎవరు ఫేమస్ అని తెలుసుకునే సమయంలో కొంత సమయం కూడా మన భారతదేశ పూర్వీకుల మన కోసం,మన దేశం కోసం ఆలోచించి తమ ప్రాణాలు కోల్పోయిన వారి గురించి వినాయక మండపాల వద్ద సీనియర్ సిటిజన్స్, విద్యావంతులు మరియు కాలనీ సంక్షేమ సభ్యుల తమ కాలనీలో ఉన్న పిల్లలకు తెలియజేయాలని సూచించారు. కాబట్టి మనమందరం ఒక్క తాటిపై ఉండి హైందవ సంస్కృతి సాంప్రదాయలను కాపాడుకుందాం అని మరొకమారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సభ్యులు, మహిళలు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### హై '(డ్రా)'మానా లేక హైడ్రా నిజమేనా..?

# హైడ్రా ముందుకా..? వెనకకా..?

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) : హైడ్రా ఈ మధ్య చేస్తున్నటువంటి చెరువులు కుంటల యొక్క ఎఫ్ .టి.ఎల్ బఫర్జోన్ లలో భవనాలు నిర్మించినవి నిర్మాణంలో ఉన్నటువంటి వాటిని కూల్చివేయడం తెలంగాణ ప్రజలతో పాటు దేశంలోని అనేక ప్రాంతాలలోని ప్రజలందరూ కూడా చర్చించుకునే విధంగా హైదరాబాద్ లోని "హైడ్రా"చర్యలు మనం గమనించవచ్చు కానీ! హైడ్రా యొక్క కమిషనర్ ఏవి రంగనాథ్ 7/9/ 2024 రోజున మీడియాలో ఒక విషయాన్ని తేటతెల్లమ్ చేశారు, అదేమిటంటే ఇప్పటికే నివాసం ఉంటున్న భవనాలను కూల్చేది లేదని, కొత్తగా నిర్మాణంలో ఉన్న వాటిని మాత్రమే హైడ్రా కూల్చివేస్తుందని ప్రజలు ఎవరు కూడా ఇబ్బందులకు గురికావొద్దని భయపడాల్సిన పనిలేదని ఆయన చెప్పారు. ఇది బాగానే ఉంది. కానీ!! బిల్డర్లు ఈ మధ్యకాలంలో వారి యొక్క తెలివితేటలు మితిమీరిపోయి భూమిని చదును చేసే సమయంలోనుండే అడ్వాన్సులను కొనుగోలుదారుల నుండి అనేక రాయితీలను ప్రకటించి బుట్టలో వేసుకుంటున్నారు. మరి అలా కట్టిన డబ్బుకు ఎవరు జవాబుదారీ అవుతారు..? బిల్డరా..? లేక హైడ్రానా..? అలా కాకపోతే లంచాలు తీసుకొని ఎఫ్.టి ఎల్, బఫర్ జోన్లలో.. నిర్మాణాలకు అనుమతులు జారీ చేసిన అధికారులా..? దీనికి సమాధానం కావాలి!!. మొన్నటి వరకు అన్నింటినీ కూల్చడం తప్పదు అని ఇప్పుడు స్వరం ఎందుకు మార్చినట్లు ఆనే విషయం రంగనాథ్ కి మాత్రమే తెలియాలి. బడా బాబులు కొందరు విద్యాసంస్థల పేరుతో కొంతమంది వ్యాపార సంస్థల పేరుతోనో" పేరు ఏదైనా కానీ! ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్లలో.. పెద్దపెద్ద నిర్మాణాలు చేపట్టిన వారు కోర్టులకు వెళ్లి కాకమ్మ కథలు చెప్పి "స్టే"

తీసుకొని వచ్చిన తర్వాత కొంతమంది నిజాయితీగా కష్టపడి చెమటోడ్చి డబ్బులు పోగు చేసి ఇల్లు కొనుగోలు చేసిన వారివి కూల్చినట్లు మీడియా ముందు వారి అర్థనాదాలు చూసిన తరుణంలోనా తెలియదు కానీ! ఆయన స్వరంలో మార్పు మాత్రం కనిపిస్తుంది. అయితే ఇన్ని సంవత్సరాలలో గడిచిన పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పరిపాలన చేసిన సమయంలో అప్పటి ఐ.టి మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేసిన వారికి గాని లేక మాజీ ముఖ్యమంత్రికి కాని తెలియకుండానే ఈ ఆక్రమణలు జరిగాయా..? అంతకుముందు అధికారంలోనున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులదా..? లేక అప్పటి మంత్రివర్గం మొత్తాన్నిదా..? కారణం ఏదైనా చెరువులు కుంటల యొక్క ఎఫ్ .టి.ఎల్ బఫర్ జోన్లలో నిర్మాణాలు మాత్రం దినదినం మూడు పువ్వులు ఆరు కాయలుగా హైదరాబాదుతో పాటు జిల్లా కేంద్రాలు, డివిజన్ కేంద్రాలు అని తేడా లేకుండా ప్రతిచోట ఆక్రమించుకుంటూ పోయారు. దాని పర్యావసానమే గతంలో మనం అనుభవించినా! ఇప్పుడు మనం ప్రస్తుతం అనుభవిస్తున్న ఈ విపత్కర పరిస్థితులకు కారణంగా చెప్పవచ్చు కానీ హైడ్రా అనే సంస్థను ఏర్పాటు చేశారు. బాగానే ఉంది దీనికంటే ముందుగా మన రాష్ట్రంలో హైదరాబాద్ తో పాటు ఎన్ని చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురి అయ్యాయి. వాటి యొక్క ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్స్ యొక్క పరిధి ఎంత అనేది ముందు నిర్ధారణకు రాకుండా కొన్నింటిలో కూల్చివేతలకు పాల్పడిన తర్వాత చెరువులన్నింటి యొక్క ఎఫ్.టి.ఎల్, బఫర్జోన్, ఎక్కడ వరకు ఉన్నాయో ఇంకా నిర్ధారణకు రాలేదని స్వయానా హైడ్రా కమిషనర్ అయిన ఏ.వి.రంగనాథ్ పేర్కొనడం హాస్యాస్పదంగా ఉంది. ఇదంతా చూస్తుంటే హైదరాబాదులోని ప్రజలు, ప్రకృతి ప్రేమికులు స్వచ్ఛంద సంస్థలు ఇంతకు ముందు నుండి హైదరాబాదును ఎలాగైనా కాపాడుకోవాలి. అనే కాంక్షతో శతవిధాల ప్రయత్నాలు చేస్తూ



ఎన్నోసార్లు ప్రభుత్వాధికారులను, అభ్యర్థించారు కానీ, పట్టించుకున్న నాధుడే లేక ఈరోజు ఈ విధంగా హైదరాబాదు నగరంతో పాటు ఖమ్మం, వరంగల్ లాంటి అన్ని జిల్లా కేంద్రాలు ప్రకృతి ప్రకోపానికి గురికావాల్సి వస్తుంది. అయితే హైడ్రా పనులు శరవేగంగా జరిగి వివిధ జిల్లాలు డివిజన్ కేంద్రాలకు కూడా విస్తరించి పనులు సవ్యంగా జరుగుతాయా? లేక తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా అధికార ప్రతిపక్ష పార్టీ, బీ ఆర్ ఎస్" దొందు– దొందే "అనే చందంగా 'నాకింత, నీకింత 'అనే విధంగా వ్యవహరించి తోక ముడిచుకుంటుందా..? లేక నిజంగానే "హైడ్రా "అనే జీవి "విచ్చిత్తి "చెందినట్లు అన్ని ప్రాంతాలకు విస్తరించుకుంటూ ముందుకు వెళుతుందా..? లేక హై' (డ్రా)మా"గా మారిపోతుందా..? అని మేడ్చల్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ మీడియా ద్వారా తెలియజేయడం జరిగింది.

# సనాతన ధర్మమే నిజమైన ధర్మం

- కెపిహెచ్‌బి సిఐ వెంకటేశ్వరరావు
- టెంపుల్ బస్టాప్ లో కపిహెచ్‌బి గణనాథుని సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- సిఐని ఘనంగా సన్మానించిన నాయకులు షేరి సతీష్ రెడ్డి

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 11, (నవభూమి ప్రతినిధి) :** సనాతన ధర్మాన్ని కాపాడుతూ ఇతర మతాలను గౌరవించాల్సిన బాధ్యత పౌరుల పైన ఉందని కె.పి.హెచ్.బి. సిఐ వెంకటేశ్వరరావు అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం కేపీహెచ్ బీ కాలనీ టెంపుల్ బస్టాప్ లో కె.పి.హెచ్.బి. కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. వినాయక నవరత్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన చిన్నారుల సాంప్రదాయా నృత్యం పలువురిని ఆకట్టుకుంది. నృత్యం చేసిన చిన్నారులను సీఐ అభినందించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావుకు కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ





అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజీవ్ రావు, మేకల మైకల్, దేవ సహాయం రవి, రాజేష్ గౌడ్,అరవింద్ రెడ్డి, నలినీకాంత్, లుంగీరాజు, రాజు ముదిరాజు, శేషగిరి నాయుడు, ఎస్ ఐ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూజలందుకున్న గణనాథుడు

### పలు ప్రాంతాలలో ప్రత్యేక పూజలు చేసిన గొట్టెముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 11, (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రుల మహొత్సవం సందర్భంగా బుధవారం కూకట్ పల్లి నియోజక వర్గం మోతీ నగర్, పీఆర్ నగర్ లో సిద్ధి వినాయక ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు సందర్శించి వినాయకునికి పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన బీసీ నాయకులు తెల్ల హరికృష్ణ



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 11, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి మాధవరం కాలనీ ఏ బ్లాక్ రోడ్ నెంబర్ 2లోని శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్, యూత్ ఆధ్వర్యంలో నెలకొన్న విగ్నేశ్వరునికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి కాలనీ వాసులు కుటుంబ సమేతంగా పూజ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు తీసుకొని ఆ విగ్నేశ్వరుని కృపకు పాత్రులైనారు.

## అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న రావుల శేషగిరి

**నవభూమి/కుత్బుల్లాపూర్,** నియోజక వర్గం పరిధిలో 125 ,128, 129, 130 డివిజన్లో వినాయక మండపాలను దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి,





# ఆయుష్మాన్ భారత్ అమలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ జారీ చేసిన సూచనలకు కట్టుబడి, 11/09/2024న, డా.టి.రఘునాథ్ స్వామి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం, ప్రీ-కాన్సెప్షన్, ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ (పి సి పి ఎన్ డి టి) చట్టం, గర్భం యొక్క వైద్య రద్దు (ఎం టి పి) చట్టం, సరోగసీ చట్టం, ఆయుష్మాన్ భారత్ యొక్క అమలు, వెక్టర్-బోర్న్ %డ% కమ్యూనికేబుల్ డిసీజెస్, రొటీన్ ఇమ్యునైజేషన్, చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన అన్ని చట్టాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయి ప్రోగ్రామ్ అధికారులతో మల్కాజ్గిరి డివిజన్ పరిధిలోని ప్రైవేట్ హాస్పిటల్స్ డయాగ్నస్టిక్ సెంటర్‌ల మేనేజింగ్, మెడికల్ డైరెక్టర్లు, గైనకాలజిస్ట్, రేడియాలజిస్టులు, పాథాలజిస్టులకు %డ% పర్యవేక్షణపై ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.

సి.ఎం.ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, కండ్లకోయలో శిక్షణ నిర్వహించబడింది. ఓరియంటేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనం హాజరు అయ్యారు , హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ...డా" రఘునాథ్ స్వామి ప్రైవేట్ హెల్త్‌కేర్ నిపుణులు పూర్తి సమాచారం మరియు చట్టపరమైన, నియంత్రణ ప్రమాణాలకు కట్టుబడి ఉండేలా ఈ శిక్షణలు అవసరమని అన్నారు. ఈ సెషన్‌లు రోగి హక్కులను పరిరక్షించడానికి, నైతిక వైద్య విధానాలను నిర్ధారించడానికి, ప్రజారోగ్య ప్రమాణాలను నిర్వహించడానికి రూపొందించబడిన ముఖ్యమైన ఆరోగ్య చట్టాలను ఎలా అమలు చేయాలి పర్యవేక్షించాలి. అనే దానిపై క్లిష్టమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి.

ఈ శిక్షణలు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో విధానాలను ప్రామాణీకరించడానికి, సంరక్షణ నాణ్యతలో ఏకరూపతను నిర్ధారించడానికి, ఆడిట్‌లు, తనిఖీలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఆరోగ్య సంరక్షణ ప్రదాతలను సిద్ధం చేయడంలో సహాయపడతాయని తెలిపారు.











## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కెవిఆర్, అందెల

**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :**మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని వివిధ వినాయక మండపాల్లో విఘ్నేశ్వరుడికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరిపై ఆ విఘ్నేశ్వరుడి కృప కటాక్షాలు ఉండాలని ప్రార్థించానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటెకర్ మధుమోహన్, స్థానిక కౌన్సిలర్లు జాపాల భావన సుధాకర్, రాజామోని రాజు ముదిరాజ్, బోధ యాదగిరి రెడ్డి, శ్రీనివాస్ నాయక్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు









## టిపిసిసి చీఫ్‌ని కలిసిన ఏడవల్లి

**పాల్వంచ సెప్టెంబర్ 11 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి నూతన అధ్యక్షులు గా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఏడవల్లి కృష్ణ బుధవారం హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు అందచేశారు. ఈ సందర్భంగా ఏడవల్లి మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ సారద్యం లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధిని సాధిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో అయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## అనారోగ్యంతో భాధ పడుతున్నా ఈశ్వర్ రెడ్డి కుటుంబానికి ఎల్ ఓసి అందజేత



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ కు చెందిన ఎస్. సుధాభర్త ఎస్. ఈశ్వర్ రెడ్డి నిరుపేద కుటుంభం అనారోగ్యంతోఓసి బాధపడుతున్న విషయం నిజాంపేట బి.ఆర్.ఎస్ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సాంభశివా రెడ్డి దృష్టికి పార్టీ కార్యకర్తలు తీసుకురావడంతో చికిత్స కోసం వారిని ఆదుకోవలసిందిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద ఆశ్రయించారు, ధీనికి ఎమ్మెల్యే చికిత్స కోసం వారికి 1,00,000/-రూ ఎల్.ఓ.సి. ని సి.ఎం.ఆర్.ఎఫ్. నిధుల నుండి మంజూరు చెయ్యించి కుటుంబ సభ్యులుకు చేయూతనందించారు. ఎల్.ఓ.సి. ని ఈ రోజు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్ , నిరుపేద కుటుంబ సభ్యులకు అందచేశారు.

## ఘనంగా ప్రతిభ ఎకో పెండ్లి గణేశా నిమజ్జనం



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన ఎకో ఫ్రెండ్లీ గణేశా కు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధమైన రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్, అధ్యాపక బృందం సునీల్ కుమార్ మానస, సౌందర్య, శోభారాణి, అరుణ, శైలజ, మమత, విద్యార్థి బృందం పాల్గొన్నారు.

## సకాలంలో రైతులకు రుణాలు అందజేయాలి

**గుండాల సెప్టెంబర్ 11 నవభూమి:** సకాలంలో రైతులకు రుణాలు అందజేయాలని రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు కాచనపల్లి ఎస్బిఐ బ్యాంకు ముందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు, గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్యులు మాట్లాడుతూ కాచనపల్లి బ్యాంకులో చాలా తక్కువ మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ జరిగిన రైతులకు తిరిగి రుణం చెల్లించడంలో బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సకాలంలో రైతులకు బ్యాంకు రుణాలు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. పాత రుణాలన్నీ మాఫీ చేసి కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలని కోరారు. బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీలకు రుణాలు తీసుకొని తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాచినపల్లి బ్యాంకులో సిబ్బంది కొరత కూడా తీవ్రంగా ఉందని ఎక్కువ మంది సిబ్బందిని నియమించి బ్యాంకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై లీడ్ బ్యాంకు అధికారులను కూడా కలవనున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల్ డివిజన్ నాయకులు బొర్రా వెంకన్న, గుగ్గిల వెంకటేశ్వర్లు, చంద్రయ్య, గణేష్ ,కృష్ణ, పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి, మండలి చైర్మన్ లకు సత్కారం

### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 11:** శాసనసభ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ (పిఎసి)గా నియమితులైన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డిలను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంను సచివాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. నాపై నమ్మకం ఉంచి పిఎసి చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు ప్రత్యేక కృత్ఞతలు తెలియచేస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ చెప్పారు. ఎమ్మెల్యే వెంట మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పృథ్వీ గాంధీ, తదితరులు ఉన్నారు.

## వ్యానులో కబేళ్లకి తరలిస్తున్న గోవులను అడ్డుకున్న బీజేపి నాయకులు: కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు

**పాల్వంచ సెప్టెంబర్ 11నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణ పరిధి లోని మంచికంటి నగర్ లో ఉన్న ఓ గోశాల నుండి అక్రమంగా గోవులను తరలిస్తున్న మినీ వ్యానుని పాల్వంచ బిజెపి నాయకులు గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భుక్య రవి నాయక్, ఓబిసి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గంధం నాగేంద్ర ప్రసాద్ గౌడ్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు శివా నాయక్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, వంశీ ప్రతాప్ కలిసి అడ్డుకున్నారు. మినీ వ్యానులో దాదాపు పది గోవులను విచక్షణారహితంగా వాటిని కాళ్ల నుండి మెడకి, మెడ నుండి కాళ్ళకి బంధాలు వేసి, అతి భయంకరరంగా, క్రూరంగా బంధించి వాటిని తరలిస్తున్నారని, వీటిని ఎక్కడికి తీసుకుని వెళుతున్నావు అని వ్యాన్ డ్రైవర్ని అడిగితే కబేళ్లకి తీసుకుని వెళు తున్న అని సమాధానం చెప్పాడని, వెంటనే పట్టణ ఎస్సై కు సమాచారం ఇవ్వటం తో ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని, విషయం తెలుసుకొని వ్యానుని, వ్యాను డ్రైవర్ని పోలీస్ స్టేషన్కు తరలించి, వ్యాన్ మీద, వ్యాను డ్రైవర్ మీద కేసు నమోదు చేశారు.

## గణేష్ నగర్‌లో అన్నదానం

**చొప్పదండి,సెప్టెంబర్11(నవభూమి):** చొప్పదండి గణేశ్ నగర్ లోని వినాయక మంటపంలో భక్తులకు బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమరెడ్డి కమిటీ నిర్వకులు పెంటి భూమయ్య కొక్కుల రాంమోహన్ రాంచంద్రం నారాయణ గౌడలక్ష్మయ్య కస్తూరి శుభ శుభశేఖర్ వెంకటెశం చెటిపెల్లి నరెందర్ బాలి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన నిర్మల్ నాయకులు





**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** బుధవారం రోజు హైదరాబాద్ లోని న్యూ ఎమ్మెల్యే క్వాటర్స్ లో టీపీసీసీ నూతన అధ్యక్షులుగా నియమించబడిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరవేణి నర్సాగౌడ్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు, పుష్ప గుచ్చంలతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్ లు పాల్గొన్నారు

# రాష్ట్రంలో భారీ వర్షాలు వరదల వల్ల జరిగిన నష్టంపై ఛాయాచిత్ర ప్రదర్శన

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో భారీ వర్షాలు వరదల వల్ల జరిగిన నష్టం పై రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన తిలకించిన కేంద్ర బృందం. జరిగిన నష్టాన్ని ఫోటో ఎగ్జిబిషన్ ఫోటోల ద్వారా వివరించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న కేంద్ర బృందం. వర్షాలు వరదలు ద్వారా వివిధ శాఖలకు ఏర్పడ్డ నష్టాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన అధికారులు, సమావేశం అనంతరం జిల్లాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి వెళ్లిన కేంద్ర బృందం





# ఎంపీ వద్దిరాజు అన్నదానం













**హైదరాబాద్, సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి-** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా అన్నదానం చేశారు ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసం సమీపాన అభిమానులు కృష్ణ, నవీన్, సాత్విక్,రాజు, ప్రసాద్,శ్రీను,మహేందర్ తదితరులు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బుధవారం మధ్యాహ్నం అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు ఆయన కుమారుడు నిఖిల్ చంద్ర పలువురికి స్వయంగా కొసరి కొసరి వడ్డించారు

# అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో వినాయక మండపాలను దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి బిజెపి నాయకులు భరత సింహారెడ్డి ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు కట్ట కుమార్ బిజెపి నాయకులు వాసు, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు కంది శ్రీరాములు, ప్రతాప్, మురళి కృష్ణ, భరత్, నవీన్ ,వీరచరీ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు







# రాయల్ డ్రిగీ కళాశాలలో వినాయక్ ఉత్సవాలు

## రు.18వేలు పలికిన వినాయక లడ్డు, ఘనంగా వినాయకుని నిమజ్జనం వేడుకలు

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** చింతల్ లోని రాయల్ డిగ్రీ కళాశాలలో వినాయక ఉత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు వివిధ రకాల మట్టి ప్రతిమలను తయారు చేసి ఐదవ రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వినాయక లడ్డు18, 000 రూపాయల వేలం పలికింది. విద్యార్థులు ఆటపాటలతో అలరిస్తూ వినాయకుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు జి.రమేష్ బాబు, ఎన్. వెంకట్ రెడ్డి, సి.హెచ్ గోవిందరెడ్డి కె. రామకృష్ణ , ఎన్. నల్లా జై శంకర్ గౌడ్ కళాశాల ప్రిన్సిపాల్ మేనకా పాటిల్ ,అధ్యాపక బృందం పాల్గొన్నారు...











